# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



బుధవారం 14 ఫిబ్రవరి,2024,పేజీలు 8

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


## పోషకాహార పంపిణీ పకడ్బంధీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా సంక్షేమశాఖ పరిధిలో జిల్లాలో పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలకు పోషకాహార పంపిణీ పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలంలో గల జైపూర్-1, దుబ్బపల్లి అంగన్వాడీ కేంద్రాలను జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య, జైపూర్ మండల తహశిల్దార్తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లల హాజరును తప్పకుండా నమోదు చేయాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా పోషకాహారం పంపిణీ చేయాలని, పిల్లల ఎదుగుదలలో ఎత్తు, బరువులను ఖచ్చితంగా నమోదు చేయాలని, శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి సకాలంలో పోషకాహారం అందించి మామూలు స్థితికి వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ యాక్టివిటీస్లో పిల్లలు ఆట పాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాలని, కేంద్రాలను పంపిణీ జరిగే కోడిగ్రుడ్ల నాణ్యత, ప్రమాణం పరిశీలించుకోవాలని, ఇది అంగన్వాడీ టీచర్ బాధ్యతగా తీసుకోవాలని, పాలు, పప్పు, కూరగాయలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు మధ్యాహ్నం అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. ప్రసవం తరువాత బాలింతలు పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు, పాటించవలసిన ఆహార నియమాలను తెలియజేయాలని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో కొంత సమయం గడిపి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు చైల్డ్ డెవలప్మెంట్ అధికారి హేమసత్య, అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## వచ్చే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లాలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా పాటిస్తూ సహకరించాలని అన్నారు. తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4 లక్షల 55 వేల 437 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 2 లక్షల 26 వేల 991 మంది పురుషులు, 2 లక్షల 28 వేల 416 మంది స్త్రీలు, 30 మంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ పరిశీలన కార్యక్రమం ఈ నెల 14వ తేదీన ఈవిఎం గోదాములో ముగింపులో భాగంగా మాకు పోలింగ్ కార్యక్రమం ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈనెల 14వ తేదీన ఉదయం 8.30 గంటలకు హాజరు కావాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు సహాయక పోలింగ్ కేంద్రాలతో పాటు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బోథ్ రెవెన్యూ డివిజన్ కల తీరేనా.?




వివరాలు 2లో

# బోథ్ రెవెన్యూ డివిజన్ కల తీరేనా..?

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఇక్కడి ప్రజలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నారు.బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నా నాయకుల్లో చిత్తశుద్ధి కొరబడటంతో కలగానే మిగిలిపోయింది. దీంతో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు జాప్యం జరుగుతుంది.దాదాపుగా50000 వేల పైచిలుకు జనాభా కలిగి ఉండి, దాదాపుగా నాలుగు దశబ్దల ముందే తాలూకాగా గణ చరిత్ర ఉన్న ఇప్పటికి బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా చేయకపోవడం బాధాకరం అని ఇక్కడి ప్రజలు ఆవేదన జరిగింది.ఇందులో మేధావులు విద్యావంతులు అన్ని వర్గాల ప్రజలు అన్ని పార్టీల నాయకులు కలిసి బోథ్ రెవెన్యూ సాధన సమితి గా ఏర్పడి 87రోజుకే పాటు రిలే నిరాహారతిక దీక్షలు నిర్వహించారు.ఇందులో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ కి అప్పటి ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు కు వినతిపత్రం అందజేశారు.ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు రాజకీయ నాయకులు బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నామని, చెప్పి ఇప్పుడు అసలు దాని ఊసే ఎత్తడం లేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో సాక్షాత్తు



రాథోడ్ బాపురావుకు బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని వినతిపత్రం ఇస్తున్న రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు. (దాచిన చిత్రం )



కలెక్టర్ రాహుల్ రాజ్‌కు బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని వినతిపత్రం ఇస్తున్న రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు. (దాచిన చిత్రం )

చెందుతున్నారు. నేరడిగొండ బజార్హత్నూర్ ఇచ్చోడ గుడిహాట్నూర్ ఉట్నూర్ ప్రాంతాలను కలుపుకొని బోథ్ తాలూకా గా ఉండేది. తర్వాత కొత్త మండలాల ఏర్పాటుతో తాలూకా నుండి మండల స్థాయిలోనే బోథ్ మిగిలిపోవడం జరిగింది.గతంలో బోథ్ తో సమానంగా తాలూకాలుగా ఉన్న నిర్మల్ ఆసిఫాబాదులు నేడు జిల్లాలుగా అభివృద్ధి చెందుతే బోథ్ మాత్రం మండల కేంద్రంగానే మిగిలిపోయింది. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బోత్ను రెవెన్యూ డివిజంగా ప్రకటించాలని బోద్ మండల ప్రజలు 87 రోజులపాటు బోథ్ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం ప్రస్తుతం ముఖ్యమంత్రి సైతం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. బోథ్ ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా చేస్తే పరిపాలన అంశాల్లో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ప్రస్తుతం వివిధ శాఖలు వేరువేరు చోట్ల ఉండడంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బోథ్ ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## అధికారం ఉందని ప్రోటోకాల్ మర్చిపోవద్దు

**తలమడుగు,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్**

ఇలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తి తలమడుగు మండల అధికార కార్యక్రమాల్లో పాల్గొనడం ఏంటని బీ అర్ ఏస్ మండల కన్వీనర్ వెంకటేష్ అధికార పార్టీ నాయకులను ప్రశ్నించారు.తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోథ్ ఎమ్మెల్యే గా గెలిచిన అనిల్ జాదవ్ కు ఎలాంటి సమచారం ఇవ్వకుండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ తలమడుగు మండలములోని పలు గ్రామాల్లో కొబ్బరికాయలు



కొట్టడం గమనార్హం అని ఆయన అన్నారు ఇకనైనా అధికార పార్టీ తమ నియంత పాలన పద్దతులను మార్చుకోవాలన్నరు. మండలంలో ప్రోటోకాల్ పాటించకపోతే మండల శాఖాపరమైన చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ప్రకాష్,ఎంపీటీసీ చంటి,అభిరామ్ రెడ్డి,గంగాధర్,సుదర్శన్ రెడ్డి,మహేష్, రామ్ కిషన్, రాంబాయి, పల్లవి,మల్లేష్,అషన్న, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

**తలమడుగు,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్**

మండలాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచేలా చేస్తాం అని జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు.తలమడుగు మండలంలోని



బరంపుర్ గ్రామంలో 25 లక్షల ఎనర్జీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు, డ్రైనేజ్ పనులకు భూమి పూజ చేసిన తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, అదే గ్రామంలో జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యనా భోజనం గురించి అడిగితెలుసుకున్నారు అలాగే 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ కోసం ఎగ్జామ్స్ వరకు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బోల్లారపు బబాన్నా, రంజిత్ రెడ్డి, ఎంఈఓ నారాయణ, ప్రధానోపాధ్యాయులు ప్రత్యూష, సెక్రటరీ అనిల్ రెడ్డి, మహేందర్ ఉపాధ్యాయులు, పిఎస్సిఎస్ డైరెక్టర్ ప్రతాప్, బాపు రావు, నర్సయ్య, నమ్ము గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఎంపీఓలను సన్మానించిన జడ్పిటిసి

**తలమడుగు,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలానికి నూతనంగా ఎంపిడిఓ ఎస్ శేఖర్ ఎంపీఓ వినోద్ కుమార్ లు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది.వారిని తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలానికి మంచి సేవలందించాలని అందరం కలిసి మెలిసి మండలాన్ని అభివృద్ధి పరుచుకుందం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న యాదవ్ పోషెట్టి సంతూ నవీన్‌లు ఉన్నారు.



# ఖోడద్ పాఠశాల సముదాయ స్థాయి మేళా

**తలమడుగు,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో పాఠశాల సముదాయ స్థాయి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలమడుగు జడ్పిటిసి గొక గణేష్ రెడ్డి,ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్, ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి,బహుమతిల ఖర్చుల నిమిత్తం రూ.10,000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన జడ్పిటిసి. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సుజాత్ ఖాన్, ఎంఈఓ నారాయణ, హెచ్ఎమ్స్ వెంకట్ రావు,కృష్ణ కుమారి, ప్రత్యూష ఉపాధ్యాయులు సుకుమార్, సురేందర్,మహేందర్,నాగేష్,ఉన్నారు.





# జెఈఈ మెయిన్స్ లో సత్తాచాటిన సిఓఈ బెల్లంపల్లి

- ఉత్తమ పర్సెంటెయిల్ సాధించిన 8 మంది విద్యార్థులు
- అభినందించిన ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) మంగళవారం విడుదలచేసిన జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ),బెల్లంపల్లి విద్యార్థులు సత్తా చాటారు. 8మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ పర్సెంటెయిల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిలో దుర్గం చరణ్ తేజ్ 85.04 పర్సెంటైల్ తో కళాశాల టాప్గా నిలువగా తరువాతి స్థానాల్లో వరుసగా తీగల అశ్రిత్-(83.64),దుర్గం అఖిలనందన్-(75.50),లింగంపల్లి అంజి-(63.39),ఆకుతోట శివసాయి-(58.17),కామెర విష్ణుచైతన్య-(55.16),పుట్టల శివ-(54.92),కొండుకూరి దిలీప్-(50.11) విద్యార్థులు తరువాతి స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. వీరితో పాటు మరో 5మంది ఐఐటి అడ్వాన్స్ పరీక్షకు అర్హతసాధించే అవకాశం ఉందని తెలిపారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచడమే కాకుండ ఎక్కువ మంది అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించే అవకాశం ఉండటం అభినందనీయమని ఆదిలాబాద్ రీజియన్ ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు ఫోన్ ద్వారా విద్యార్థులను,ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను అభినందించారు. జనవరి 27 నుండి 31 వరకు జరిగిన జెఈఈ మెయిన్స్-2024 మొదటి సెషన్ కు కళాశాలనుండి 39మంది హాజరయ్యారు. ఏప్రిల్ లో 2వ సెషన్ జరుగుతుందని ఈ రెండింటిలో ఉత్తమ ఫలితాన్ని తీసుకొని కటాఫ్ పర్సెంటైల్ తో అడ్వాన్స్ కు అర్హత ఇస్తారు. వీరికి జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఉంటుంది. దీనిలో ప్రతిభ చూపిన వారికి దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటి లలో అడ్మీషన్స్ ఇస్తారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సిఓఈ సూపరింటిండెంట్ అవధూత రాజశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యాపకులు నాగినేని శ్రీరామవర్మ,మిట్టా రమేష్,చందా లక్ష్మీనారాయణ,కట్ల రవీందర్,ముద్దసాని శోభ సిబ్బంది సమేందర్,తేజశ్వి, రాజశేఖర్, ఐ.మల్లేష్ లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణలను తనిఖీ నిర్వహించిన ఏ ఓ రాజుల నాయుడు



**పెంచికల్పేట,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్** పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి, గుంట్లపెట్ మరియు చెడ్వాయి గ్రామాల్లో మంగళవారం ఎరువుల దుకాణాల్లో ఏ ఓ రాజుల నాయుడు తనిఖీ నిర్వహించారు. గోదాములలో ఎరువుల నిల్వలను ఈపిఓఎస్ నిల్వలతో సరిపోల్చడం జరిగింది అని తెలిపారు . రైతు ఆధార్ నమోదు చేయకుండా ఎట్టి పరిస్థితుల్లో అమ్మకాలు జరపకూడదని ఆదేశించడం జరిగింది. వారానికి పది దుకాణాలు చొప్పున వ్యవసాయ అధికారులకు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులకు ఈ విధమైన నిల్వలు తనిఖీ చేయాలని నిర్దేశించడం జరిగింది అని . ఈ కార్యక్రమంలో ఏ డి ఏ రాజుల నాయుడు ఏ ఈ ఓ లావణ్య పాల్గొన్నారు.

# పులి దాడిలో మృతి చెందిన ఆవులునష్టపరిహారం అందించిన అటవీ శాఖ అధికారులు




**గుడిహత్నూర్,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్.** చిరుత పులి దాడిలో గత ఏడాది డిసెంబర్ నెలలో మరణించిన ఆవులు ముత్నూర్ , ధామన్ గూడ గ్రామానికి చెందిన రెండు ఆవులు మృతి చెందగా ఆవుల యజమానులకు మంగళవారం ఇచ్చోడలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో ధామన్ గూడ కు చెందిన కృష్ణ కు రూ. 23000 మరియు ముత్నూర్ గ్రామానికి చెందిన నాగర్గోజే కేశవ్ కు రూ. 12000 చెక్కులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి. పుండలిక్ అందజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ వన్య ప్రాణాలను సంరక్షించాలన్నారు. వన్యమృగం దాడిలో పశువులు మరణిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వన్యమృగం దాడిలో పశువులు మరణిస్తే వాటి యజమానులకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. వన్యమృగాల వేట కోసం విద్యుత్ తీగలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు ఎఫ్ఎస్ఓ. భూమన్న ఎఫ్ బి.ఓ. కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## బోథ్ గ్రామపంచాయతీ పాలకవర్గంకు సన్మానం

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్** బోథ్ మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గత పాలకవర్గ సర్పంచ్ సురేందర్ యాదవ్ గారిని, వార్డు సభ్యులను ఎంపీపీ తుల శ్రీనివాస్ , ఎం.పీ.ఓ మహేందర్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ అంజయ్య సన్మానించడం జరిగింది. ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ పదవులు ఎవరికి శాశ్వతం కాదని, ప్రజల దీవెనలు ఎవరిపై ఉంటే వారే నాయకులవుతారని, ఇకపై కూడా ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు సర్పంచ్గా పదవి బాధ్యతలు స్వీకరించి, విజయవంతంగా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్నాము అని, ఐదు సంవత్సరాల పాలనలో ప్రజల మన్ననలను పొందామని , గతంలో ఎన్నడు చేయని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకెళ్లామని ఇకపై కూడా ప్రజలకు సేవ చేసే ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదలబోమని, అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యమని కొనియాడారు. ఇలాంటి నాయకత్వం మన సమాజానికి అవసరమని తెలిపారు. తనకు ఐదు సంవత్సరాల సర్పంచ్ గా పదవి కాలం బోథ్ ప్రజలు ఇచ్చినందుకు, బోథ్ ప్రజలకు ఎల్లవేళల రుణపడి ఉంటానని, ఇకపై కూడా బోథ్ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగయ్య, వెంకటేష్ వినయ్ లక్ష్మి, అపర్ణ, గంగామణి, షేక్ షాకీర్, తుకారం, గోపి, లక్ష్మి, గిరీష్, తస్లీమా బేగం, తదితరులు పాల్గొన్నారు.



# గజ్జలమ్మ దేవి ఆలయ దర్వాజా వెండి తొడుగు కొరకు 25 తులాల వెండి విరాళం

**కుంటాల,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్** కుంటాల మండల కేంద్రంలోని సుప్రసిద్ధ గజ్జలమ్మ దేవి ఆలయ దర్వాజా కొరకు 25 తులాల వెండి తొడుగును కుంటాల మాజీ సర్పంచ్ సమత వెంకటేష్ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సమత మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆలయ పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సి.ఎం.ఆర్. లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసుల నమోదుతో పాటు మిల్లు సీజ్..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసుల నమోదుతో పాటు మిల్లు సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో



గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వాజిద్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, నాయకులతో సి.ఎం.ఆర్. లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్ల సంఘం నాయకులు రైస్ మిల్లుల యజమానులను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి స్థాయిలో సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలు కేటాయించగా 73 శాతం పూర్తి చేయడం జరిగిందని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు మిల్లులు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. 2022-23 ఖరీఫ్కు సంబంధించి సి. ఎస్.సి. క్రింద 17 వేల 58 మెట్రిక్ టన్నుల రా రైస్ మిల్లులకు కేటాయించగా 16 వేల 835 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్. పూర్తి చేయడం జరిగిందని, ఎఫ్.సి.ఐ. క్రింద 33 వేల 171 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయించగా 17 వేల 692 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్., 29 వేల 225 మెట్రిక్ టన్నుల రా రైస్ కేటాయించగా 24 వేల 367 మెట్రిక్ టన్నుల సి.ఎం. ఆర్. పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రబీకి సంబంధించి ఎఫ్.సి.ఐ. క్రింద 22 వేల 593 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ రైస్ మిల్లులకు కేటాయించగా 17 వేల 834 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్. పూర్తి చేయడం జరిగిందని, 38 వేల 611 మెట్రిక్ టన్నుల రారైస్ కేటాయించగా 258 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్. పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా మండల వారిగా ప్రతి రోజు పురోగతిని పరిశీలించడం జరుగుతుందని, నిర్దేశించిన లక్ష్యాలను రైస్ మిల్లులు పూర్తి చేయాలని తెలిపారు. ఫిబ్రవరి మాసాంతంలోగా సి.ఎం.ఆర్. లక్ష్యాలు పూర్తి చేయని రైస్ మిల్లర్లపై చర్యలతో పాటు వారికి కేటాయించిన ధాన్యాన్ని వేరే మిల్లులకు కేటాయిస్తామని, రైస్ మిల్లర్ల విషయంలో యూనియన్ నాయకులు తగు చర్చలు జరిపి లక్ష్యాలు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితున్ని పరామర్శించిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



**తానూర్,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**
తానూర్ మండలం జవుల(కె)గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త నాగనాథ్ మధునికార్ ఇటీవలే ప్రమాదవశాత్తు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ నిజామాబాద్ మనోరమ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు.వీరితో పాటుగా జవుల(కె) గ్రామ మాజి సర్పంచ్ చక్రధర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**భైంసా,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని సిద్ధార్థ నగర్ లో భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా సరైన ధ్రువ పత్రాలు లేని 76 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు,1 ఫోర్ వీలర్,మొత్తం 80 వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా సరైన వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**
సంప్రదాయ చేతివృత్తులు, హస్త కళాకారులను బలోపేతం చేయడంతో పాటు ఆర్థికంగా చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేతి, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి సామర్థ్యాన్ని మెరుగుపరచి ఉత్పత్తి ఉత్పాదకతను పెంచేందుకు పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పథకంలో చేరిన వారికి సర్టిఫికెట్, గుర్తింపు కార్డు, శిక్షణ, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం, మార్కెటింగ్ లో ప్రభుత్వ మద్దతు అందించడం జరుగుతుందని, 18 కుల వృత్తులను ఈ పథకంలో చేర్చడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, కుటుంబంలో 18 సంవత్సరాల నిండిన ఒకరు మాత్రమే అర్హులని, విద్యార్హతతో సంబంధం లేకుండా కామన్ సర్వీస్ సెంటర్ లో ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి 5 నుండి 7 రోజుల ప్రాథమిక నైపుణ్యం, 15 రోజుల అధునాతన నైపుణ్య శిక్షణ ఇస్తూ రోజుకు 500 రూపాయల భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ పూర్తి అయిన తర్వాత 15 వేల రూపాయల టూల్ కిట్, ధ్రువీకరణ పత్రం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అర్హులైన అందరికీ లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జి . ఎం. రఘు, జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మెప్మా ప్రాజెక్టు అధికారి మోతిరామ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హనుమంతరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, కామన్ సర్వీస్ సెంటర్ జిల్లా సమన్వయకర్త రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్

**మంచిర్యాల,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు అధికారిగా కిషన్ బాధ్యతలు స్వీకరించి జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని, శాఖ పరిధిలో కేటాయించిన



విధులను అధికారుల సమన్వయంతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఇటీవల బదిలీల ప్రక్రియలో భాగంగా ఇక్కడి పని చేసిన బి. శేషాద్రి స్థానంలో ఆదిలాబాద్ నుండి బదిలీపై వచ్చారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం 2024 క్యాలెండర్ను జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో



జిల్లా పౌరసంబంధాల అధికారి వై.సంపత్కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల విధులలో నాల్గవ తరగతి ఉద్యోగుల ప్రముఖ పాత్ర వహిస్తారని, ఉన్నతాధికారుల ఆదేశాలను సమర్థవంతంగా పాటిస్తూ సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు గిట్ల సుమిత్, ప్రధాన కార్యదర్శి కమ్మల గోవర్ధన్, కోశాధికారి శ్రీనివాస్, మహిళా విభాగం కార్యదర్శి తారాబాయి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**తానుర్,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**

తానుర్ మండలంలో అకాల వర్షం తీరని నష్టాన్ని మిగిల్చింది.ఆదివారం కురిసిన వర్షానికి వందలాది ఎకరాల్లో నష్టం జరిగింది.ముఖ్యంగా మండలంలోని కోలూరు,మొగిలి,మసల్గా,ఎల్వి



గ్రామాల్లో నష్టపోయిన పంటలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరిశీలించారు.జొన్న,మొక్కజొన్న పంట పూర్తిస్థాయిలో నెలకొరగడం,పొగాకు పంట వడగళ్ల వల్ల పూర్తిస్థాయిలో ఆకు రాలిపోవడం,శనగ,ధనియా,పుచ్చకాయ పంటలు దెబ్బ తినడంతో తాము ఎకరానికి 30 వేల నుంచి లక్ష రూపాయల వరకు నష్టపోవాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.చేతికందిన పంట ఒకే గంటలో కురిసిన వర్షంతో నష్టపోయామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.మంగళవారం నష్టపోయిన ప్రాంతాలన్నీ తిరుగుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ రైతులకు పరిహారం ఇవ్వాలని కోరుతూ నిన్న అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలవడం జరిగిందన్నారు.ఆందోళన చెందవద్దని ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు పాటుపడతానన్నారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ శాఖ ఎడిఎ వీణ,బిజెపి నాయకులు శివాజీ పటేల్,చక్రధర్ పటేల్,చిన్నారెడ్డి, లక్ష్మారెడ్డి,గ్రామస్తులు,రైతులు,తదితరులు ఉన్నారు.

## మట్కా జూదం ఆడుతున్న ఒకరి అరెస్ట్

**కాగజ్ నగర్,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామంలో సట్టా మట్కా జూదం ఆడుతున్న ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు అందిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో చింతగూడలో తనిఖీలు చేపట్టగా మెహమూద్ వద్ద మట్కా కు సంబంధించిన చిట్టీలు లభ్యం అయ్యాయి. అతని వద్ద 4320 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేసినట్టు టాస్క్ ఫోర్స్ సీఐ తెలిపారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సీఐ రానా ప్రతాప్ మాట్లాడుతూ.. లిజిల్లాలో మారుమూల ప్రాంతంలో ఎక్కడైనా.. మట్కా, ఆన్లైన్ పోస్టింగ్, జూదం, పేకాట ఆడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ టాస్క్‌లో టాస్క్ ఫోర్స్ సిబ్బంది పిసి మధు, రమేష్, సంజీవ్ పాల్గొన్నారు.

## విమర్శలు ఆపి అభివృద్ధి చేయండి

**నేరడిగొండ ,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పై నిన్న బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన వాక్యాలను వారు ఖండించారు. నేరడిగొండ మండల కాంగ్రెస్ నాయకులు ఆడే వసంతరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని,బోథ్ నియోజకవర్గలో అభివృద్ధి పదంలో నడిపిస్తున్న మా నాయకుడి మీద విమర్శలు చేయడం సరికాదన్నారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిలో పోటీ పడదాం అన్నారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీ తోని మా నాయకునితో సాధ్యమని ఆయన అన్నారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధిని ఆపితే ప్రజలే బిఆర్ఎస్ నాయకులకు గుణపాఠం చెప్తారన్నారు. ఇటువంటి వాక్యాలు ఇంకోసారి పునరావృతం అయితే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు అల్లూరి ప్రఫూల్ చందర్ రెడ్డి ,నాయుడు రవి, మైనార్టీ చైర్మన్ వకీల్, నాయకులు పాల శంకర్, ఆడే జనార్ధన్ రాములు, కృష్ణ ,రవి రజుగౌడ్, శంకర్, హసిఫ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# నాగోబా జాతరకు వీడ్కోలు

## - శ్యంపూర్‌కి పయనమైన మెస్రం వంశీయులు

## - బెతాల్,మండగజిలింగ్ ప్రత్యేక పూజలు

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి13,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో కేస్లాపూర్ నాగోబా సన్నిధిలో మెస్రం వంశీయుల చివరి రోజు సంప్రదాయక పూజలు కావడంతో బెతాల్ ,మండగజిలి దేవతలకు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు.నాగోబా జాతర కు వీడ్కోలు పలికారు.



### బెతాల్ దేవతకు మెస్రం వంశీయుల ప్రత్యేక పూజలు

నాగోబా ఆలయ ఆవరణలో బేతాల్ దేవతకు సంప్రదాయ బద్ధంగా మెస్రం వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెతాల్ దేవత పేరిట సంప్రదాయ పద్ధతిలో నేలపై తంబాకు వేసి అక్కడ నుంచి నాగోబాను మొక్కుకున్నారు. వైద్యాలు వాయిస్తూ నృత్యాలు చేస్తూ గోవడ్ కు చేరుకున్నారు. అనంతరం గోవడ్ ఎదుట మెస్రం వంశీయుల మహిళల ఆధ్వర్యంలో మెస్రం వంశీయుల చేతి కర్రతో పాటు పెద్దల పాదాలను నీటితో కడిగారు.మెస్రం వంశీయుల పెద్దలకు మహిళలు సంప్రదాయకంగా మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం వేరువేరుగా బెతాల్ నృత్యాలు చేశారు.



### మండ గాజలిక్ పూజలు...

నాగోబా ఆవరణలో భక్తులు సమర్పించిన పేలాలు,కొబ్బరి కాయలు ఒక చోటికి పేర్చి మెస్రం వంశీయులకు ప్రసాదంగా అందజేశారు.పూజలకు ఉపయోగించిన మట్టి కుండలను ఆడపడుచులకు అందజేశారు.కేస్లాపూర్ జాతర ముగింపు సందర్భంగా మెస్రం వంశీయులు ఉట్నూర్ మండలం శ్యాంపూర్ లోగల బుడుందేవత ను ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మెస్రం వంశీయులు తమతమ స్వస్థలాలకు చేరుకుంటారు.

## అత్యవసర సమయంలో ఎర్ర రక్తకణాలు దానం చేసిన యువకుడు

**భైంసా,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని జిడిఆర్ హాస్పిటల్‌లో సాహెబ్ రావు అనే పేషెంట్ కు కాలు విరిగి ఆపరేషన్ కొరకు రక్తం తక్కువ అయింది.వెంటనే ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ప్రీతం ఏ పాజిటివ్ ఎర్ర రక్త కణాల కొరకు సురేష్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న భైంసా పట్టణంలోని కిసాన్ గల్లి యువకుడు నంగోళ్ళ శ్రీకాంత్ జీవన్ ధార రక్తనిధి కేంద్రానికి వచ్చి ఏ పాజిటివ్ ఎర్ర రక్తకణాలు దానం చేశారు.అనంతరం రక్తదాత శ్రీకాంత్ ను ఆసుపత్రి సిబ్బంది,రోగి బంధువులు,బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్ సురేష్ అభినందించారు.




## కేయుపిఎంఎ జాయింట్ సెక్రెటరీకి ఘనంగా సన్మానం

**కుబీర్,ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సట్ల రవి కాకతీయ యూనివర్సిటీ ప్రైవేట్ మేనేజ్మెంట్ అసోసియేషన్(కేయుపిఎంఎ)కు జాయింట్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా ఆయనను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ఎా ట ు ఎ్ డ్ తా న ని అన్నారు.అంతేకాకుండా డిగ్రీ కళాశాల విద్యార్థుల సమస్య సాధనకు కృషి చేస్తానని తెలిపారు.



## సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కార్మిక సంఘాలు ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన వద్దు అని, సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంది అని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడంలో అందరూ భాగస్వాములు కావాలని,ఇట్టి సమ్మెలో ఉద్యోగులు, పాల్గొనకుండా సహకరించాలని, విజ్ఞప్తి చేస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## గుడిహత్నూర్ ఎంపీడీవో గా మహమ్మద్ అబ్దుల్ హై



**గుడిహత్నూర్: 0 ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్**

గుడిహత్నూర్ ఎంపీడీవో గా అబ్దుల్ హై మంగళవారం బాధ్యతలు సేకరించారు ఇక్కడ నిధులు నిర్వహించిన ఎంపీడీఓ అరుణ నిర్మల్ బదిలీపై వెళ్లారు మహమ్మద్ అబ్దుల్ హై ముందుగా మంచిర్యాలలో ఎంపీడీవోగా పనిచేశారు బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ సిబ్బంది శాలువాతో సన్మానించి అందించారు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ



**కడెం,ఫిబ్రవరి 13 సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం లింగాపూర్ గ్రామానికి జాతీయ వనరుల పరిరక్షణ సేవ పథకం కింద 21 లక్ష ల రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ను మన ఎంపి సోయం బాపురావ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించరు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పడల రాజశేఖర్, మండల అధ్యక్షుడు దర్మాజి కిష్టయ్య, శక్తి కేంద్ర ఇంఛార్జి పడాల రాజేష్, యువ మోర్చ ఇంఛార్జి రామగిరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**ముధోల్, ఫిబ్రవరి 13సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి భాస్కర్ నాయక్,



ఏఈఓ ప్రవీణ్ కుమార్ గోధుమ-మొక్కజొన్న-కుసుమతో పాటు ఇతర పంటలను పరిశీలించారు. పంటలకు ఆశించే పురుగులను తొలి దశలోనే గుర్తించి నివారణ చేపట్టాలని రైతులకు సూచించారు. చీడపీడలు, అగ్గి తెగుళ్లు వ్యవసాయ అధికారికి చూపించి ఎలాంటి పిచికారి ముందు వాడలో తెలుసుకోవాలన్నారు. గోధుమ- వరి- మొక్కజొన్న -జోన్న -కుసుమ తో పాటు వేరుశనగ కందులు పంటలపై ఆశించే పురుగులు నివారణకు తగు జాగ్రత్తలు తీసుకొని సలహా సూచన పాటించి వారి ఆదేశాల మేరకే క్రిమిసంహారక మందులు వాడాలని రైతులు తెలియజేశారు. రైతుల మల్లేష్, నాగేష, ప్రేమ్ దాస్, బొగ్గులోల్ల సాయినాథ్, గంగా సింగ్, ప్రకాష్, సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## కడ్తాల్ లో ప్రతిష్టాపనకు ముస్తాబైన 23 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం

**సోన్, ఫిబ్రవరి 13 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో నిర్మించిన 23 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపనకు సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. గ్రామానికి చెందిన గల్ఫ్ కమిటీ మిత్ర బృందం రూ. 8 లక్షలతో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించారు. బుధవారం వసంత పంచమిని పురస్కరించుకొని మధ్యాహ్నం 12.45 గంటలకు విగ్రహ ప్రతిష్టాపనకు అన్ని ఏర్పాట్లు చేశారు. హనుమాన్ ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



## మహిళా లోకానికి స్ఫూర్తి.. సరోజినీ నాయుడు కీర్తి

**-ఆమెను ఆదర్శంగా తీసుకొని అందరూ ఎదగాలి**

**-ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్**

**-కళాశాలలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

భారత కోకిలగా పేరెన్నికగన్న సరోజినీ నాయుడు కీర్తి.. మహిళా లోకానికి స్ఫూర్తిని ఇస్తుందని



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం కళాశాలలో సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల కారిడార్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు.. ముఖ్యంగా మహిళా విద్యార్థులు అధిక సంఖ్యలో భాగస్వామ్యం అయ్యారు.

**అందరూ ఎదగాలి....**

సరోజినీ నాయుడును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి బాలిక, ప్రతి మహిళ ఎదగాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు. భారతదేశంలో వివిధ రంగాలలో అత్యున్నత స్థాయి ప్రతిభ కనబరిచిన సరోజినీ నాయుడు జీవితం భారతీయులందరికీ స్ఫూర్తిదాయకంగా, ఆదర్శవంతంగా నిలుస్తుందని తెలిపారు.

**వ్యాసరచన, ఉపన్యాస పోటీలు....**

జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల సాంస్కృతిక విభాగం మరియు తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు 'మహిళా చేతనం' అనే అంశంపై వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాలకు చెందిన బిఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళా చైతన్యం గురించి రాశారు, ఉపన్యాసించారు. ఈ పోటీల విజేతలకు మార్చి 8న కళాశాలలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీలత, ఎం.గోపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలి

**- బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ముత్యం రెడ్డి**



**ముధోల్,13ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల అకాల వర్షం కారణంగా మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలం లోని ఆయా గ్రామాల్లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మంగళవారం తాసిల్దార్ అతి కొద్దీన్ వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ అకాల వర్షం కురవడంతో చేతికి వచ్చిన పంట నేలపాలైనట్లు ఆయన పేర్కొన్నారు. నష్టపోయిన పం ట వివరాలను అధికారులు స ర్వే చేయించి, రైతులకు నష్టప రిహారం అందే విధంగా చూడా లని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ ఓ బి సి మోర్చా అధ్యక్షులు భోజన్న, మండ ల బిజెపి పార్టీ అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు ధర్మపురి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తరోడలో ఘనంగా ఊరు పండుగ

## ప్రత్యేక ఆకర్షణగా పోతరాజుల విన్యాసాలు

**ముధోల్, ఫిబ్రవరి13. సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో మంగళవారం ఊరు పండుగను గ్రామస్తులు ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. పురస్కరించుకొని పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయబద్ధంగా గ్రామస్తులు గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. పంటలు బాగాపండి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కా ర్య క్ర మం లో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మంచిర్యాల నుండి ప్రత్యేక రైలులో అయోధ్యకు బయలుదేరిన రామ భక్తులు

**మంచిర్యాల రూరల్, ఫిబ్రవరి 13 , సూర్య మేజర్ న్యూస్.**

బీజేపీ ఆధ్వర్యంలో అయోధ్య దర్శన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి 8:30 గంటలకు



మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి మంచిర్యాల జిల్లా లోని 1400 మందికి పైగా రామ భక్తులు మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆస్తా రైలులో అయోధ్యకు బయలు దేరి వెళ్ళడం జరిగింది. ముందుగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం వెంకటేశ్వర టాకీస్ నుండి ముఖరం చౌరస్తా మీదుగా రైల్వే స్టేషన్ వరకు రామ భక్తులతో కలిసి శోభ యాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ , మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రపట్ల సునీల్ రెడ్డి , రామగుండం బీజేపీ నాయకురాలు కందుల సంధ్య రాణి మరియు పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ప్రత్యేక రైలు కు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ వందల ఏండ్ల హిందువుల కళ అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృషి తోనే సాధ్యం అయిందని అన్నారు. అయోధ్య రామున్ని హిందువులు అందరూ దర్శించుకోవాలన్న ఉద్దేశం తో బీజేపీ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్ నుండి ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి రామ భక్తులకు రాముని దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒక్కసారి రైలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. హిందువులు ప్రతి ఒక్కరూ ఆ శ్రీ రాముని దర్శించుకోవాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యావేక్షించిన వైద్యాధికారులు

**పెంబి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంఎచ్ఓ రాజేందర్,



ప్రోగ్రం ఆఫిసర్ శ్రీనివాస్ వ ు ం గ ళ వా ం ం పర్యావేక్షించారు.గత ఆదివారం ఆసుపత్రిలో సిబ్బంది ఎవరు లేక ఓ చిన్నారికి వైద్య సేవలు అందక ఖానాపూర్ వెళ్లిన ఘటనపై పాత్రికేయులు విద్యాధికారులను వివరణ అడగగా ఈ ఘటనపై విచారణ చేపడతామని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నిత్యం ఆసుపత్రి లో సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మందుల కొరత లేకుండా అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

## విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణి

**పెంబి, ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని నాగపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సెంటర్ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మంగలవారం ఆట వస్థువులను పంపిణి చేసారు.ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల అనంతరం విద్య వాలంటరిని ఏర్పాటు చేసి విద్యార్థులకు రోజుకొక్క పాఠం బోధిన్నారని, దీని వల్ల పిల్లలకు విద్య అబ్యాసన నైపుణ్యం పెరుగుతుందని అన్నారు.విద్యతో పాటు అటలకు కూడా ప్రాధాన్యం ఉంటుందని, త్వరలోనే మండలంలోని మరిన్ని పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ ప్రియ, ఉపాధ్యాయులు రజిత, పంచాయతీ సెక్రటరీ అనూష, అంగన్వాడీ టీచర్ సంపూర్ణ, ఎస్ఎంసి చైర్మెన్ సంధ్య, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.




## ఛలో మేడిగడ్డ ముఖ్యమంత్రితో బయలుదేరిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 12 , సూర్య మేజర్ న్యూస్,**

మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమలు & శాసన సభ



వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో పాటు తదితర మంత్రులు, బెల్లంపల్లి నియోజకవర్గం ఎం.ఎల్.ఏ గడ్డం వినోద్ వెంకటస్వామితో పాటు తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బయల్దేరివెళ్లారు. మధ్యాహ్నం 3 గంటలకు బ్యారేజీ వద్దకు చేరుకోనున్నారు.ప్రధానంగా మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న ఏడో బ్లాక్ లోని పిల్లర్లను సీఎం బృందం పరిశీలించే అవకాశం ఉండడంతో. ఆ ప్రాంతానికి వెళ్లేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. అక్కడ నదీ గర్భం నుంచి నీరు పైకి వస్తుండడంతో మోటార్లతో ఎత్తిపోశారు. బ్యారేజీ ప్రాంతంలో వ్యూపాయింట్ వద్ద సుమారు 3 వేల మంది కూర్చోవడానికి వీలుగా సభా స్థలిని ఏర్పాటు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలు, మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితిని ఇక్కడి నుంచే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రజలకు సీఎం వివరించనున్నారు అని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలియజేశారు.

## మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని రాష్ట్ర ప్రజలకు వివరించేందుకే మేడి గడ్డ సందర్శణ

**లక్షెట్టిపేట సూర్య మేజర్ న్యూస్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్ధత, అవినీతి వల్లనే మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని, ఆ అవినీతిని రాష్ట్ర ప్రజలకు వివరించేందుకే సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల బృందం కాళేశ్వరం, మేడిగడ్డను




సందర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగళి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం అయన మండలంలోని కార్యకర్తలతో కలిసి మేడిగడ్డ సందర్శనకు బయలుదేరారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. గతంలో బ్యారేజ్ ల వద్ద పోలీసులని కాపలా పెట్టేవారని దానితో అవినీతి కప్పిపుచ్చారన్నారు. ప్రజల సొమ్మును నాసిరక నిర్మాణాలతో నీళ్ల పాలు చేశారని మండిపడ్డారు. తుమ్మీ హెట్టి వద్ద నిర్మిస్తే తక్కువ వ్యయంతో ఎక్కువ లాభముండెదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి, ఆంధ్ర వాళ్ళతో చీకటి ఒప్పందం కుదుర్చుకొని, ఇప్పుడు అధికారం కోల్పోయాక సిగ్గు, శరం లేకుండా చలో నల్లగొండ అని డబుల్ రాజకీయాలు చేస్తున్నరన్నారు. కేసీఆర్ జగన్ ను ప్రగతి భవన్ పిలిపించుకొని మాట్లాడుకొని చీకటి ఒప్పందం చేసుకొని ఇప్పుడు తెలంగాణ ప్రజలకు తెలియనట్టు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో . నవాబ్ ఖాన్ . జాకీర్ . లక్ష్మణ్ .సందెల సురేష్,అంకతి శ్రీను, నలిమెల రాజు, అన్నం చిన్నన్న, చందు, కమ్మరి బుచ్చన్న, చిట్టి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

**మంచిర్యాల రూరల్, ఫిబ్రవరి 13 , సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని ఏఐటీయూసీ నాయకులు కోరారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో పాల్గొని సమ్మె పోస్టర్ విడుదల చేస్తూ జీవన విధానం అత్యంత దుర్భరం వారందరికీ కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో




అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 2021 లో తెచ్చిన 5కనీస వేతన జి.వో లను గెజిట్ లోకి తెచ్చి అమలు చేయాలన్నారు. వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగ గుర్తించాలని కోరారు. మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పుడున్న వేతనం సరిపోక నానా ఇబ్బందులు పడుతున్నారని , ఈ ప్రభుత్వం వెంటనే గుర్తించాలని వారి శ్రమకు తగ్గ వేతనం లేదని వారి జీవనం ఎలా సాగుతుందో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాయమల్లు, మధు,నర్సయ్య,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) ల మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి

### - రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్

**నిర్మల్ ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) ల మొదటి లెవెల్ చెకింగ్ ప్రక్రియపూర్తి చేసిన తర్వాత మాక్ పోల్ నిర్వహించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం



సమీపంలో ఏర్పాటు చేసిన ఈవిఎం గోదాం ఆవరణ లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి అయిన సందర్భంగా మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో మాక్ పోల్ నిర్వచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ఈవీఎంలు మొత్తం 4134 బ్యాలెట్ యూనిట్స్, (1596) కంట్రోల్ యూనిట్స్, (1199) వివి ప్యాట్స్ 1339 మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, 181 రిజక్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల 10 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ ముగిసిందని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ ఈ రొజు, రేపు నిర్వహించడం జరుగుతుందని, పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ , నిబంధనలు తూచ తప్పకుండ పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ఇందులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి జిల్లా అధ్యక్షులు సిరికొండ రమేష్ , కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ గాజుల రవి, బీజేపీ జిల్లా సెక్రెటరీ శ్రావణ్ రెడ్డి, ఎంఐఎం జనరల్ సెక్రెటరీ మజర్ ఎలక్షన్ టెక్నికల్ ఇంజనీరింగ్ సాహెూ, ఎన్నికల సూపరెండెంట్ శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9లోగా సి యం ఆర్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలి

### - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్**



ఈ నెల 29 లోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ దిగుమతి చేయాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో సిఎంఆర్ రైస్ మిల్లుల వారీగా పెండింగ్ వివరాలపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంకనూ ప్రభుత్వానికి సరఫరా చేయవలసిన పెండింగ్ సిఎంఆర్ బియ్యం నిల్వలను త్వరితగతిన భారత ఆహార సంస్థకు దిగుమతి చేయాలన్నారు. నిర్దేశిత సమయంలో పంపిణీ చేయని మిల్లుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీకళ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

**నిర్మల్ ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్**



ప్రతి రెండేళ్లకు ఒకసారి పెద్ద ఎత్తున జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. నిర్మల్ పట్టణంలోని బస్ డిపోలో ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి 25 వరకు వారం రోజులపాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని భక్తులకు సూచించారు.

## కోటి కుంకుమార్చనకు సర్వం సిద్ధం

**నిర్మల్ ఫిబ్రవరి 13 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ కాలనీలోని రాజ శ్యామల పీఠంలో బుధవారం నిర్వహించనున్న కోటి కుంకుమార్చన కార్యక్రమ ఏర్పాట్లను రాజశ్యామల పీఠం నిర్వాహకులు పూర్తి చేశారు. బుధవారం వసంత పంచమి దివ్యమైన ముహూర్తం కనుక ఈ వేలావిశేషంలో సందర్భాన్ని పురస్కరించుకొని కోటి కుంకుమార్చనను 11 వేల మంది మహిళలచే నిర్వహించనున్నారు. కుంకుమార్చనలో పాల్గొనే మహిళలకు ఇప్పటికే చీరలను కానుకగా ఉచితంగా అందజేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు, భక్తులు సకాలంలో హాజరై కుంకుమార్చనలో పాల్గొనాలని తెలిపారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**నిర్మల్ ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త పారిశ్రామిక, రైతు గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా సమ్మె చేపడుతున్నామని తెలిపారు. కావున ఈ సమ్మెను విజయవంతం చేసేందుకు కార్మికులు రైతులు తరలి రావాలని సూచించారు.



## ఆర్టీసీ ఉద్యోగులకు వైద్యపరీక్షలు

**నిర్మల్ ఫిబ్రవరి 13, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్లోని ఏరియా ఆసుపత్రిలో ఆర్టీసీ ఉద్యోగులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 107 మంది ఆర్టీసీ ఉద్యోగులకు బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు చరణ్ వారికి మాత్రలు అందజేసి పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఇందులో డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి సహాయ మేనేజర్లు ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు.

## పెంబి సీసీ రోడ్లకు మహర్ధశ

**-రూ. ఎనభై లక్షలతో అభివృద్ధి పనులు**
**-నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీలతో గ్రామంలో కొత్త కళ**
**- తీరనున్న ఇబ్బందులు,హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు**

**పెంబి, ఫిబ్రవరి 13,సూర్య మేజర్ న్యూస్:**



నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాలతో పెంబి గ్రామంలో ఏళ్ల నాటి సమస్యలు తీరడంతో పాటు, గ్రామంలో కొత్త కళ సంతరించుకొంటోంది. సుమారు 15 ఏళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్లు పాడవడం, మిషన్ భగీరథ పైపు లైన్ ల కోసం సీసీ రోడ్లను తవ్వి తిరిగి మరమ్మత్తులు గాలికి వదిలేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల ఎనభై లక్షలతో గ్రామంలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడంతో సమస్యలన్నీ తీరానున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### బెల్లంపల్లిలో షార్ట్ సర్క్యూట్ వల్ల

## ఇంట్లో లక్ష రూపాయల ఆస్తి నష్టం

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 13 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి 13వ వార్డు గాంధీనగర్ ఏరియాలోని ఆశ వర్కర్ మారెల్లి మాధవి నివాసంలోని షార్ట్ సర్క్యూట్ అయ్యి దాదాపుగా 45000వేల రూపాయలు ఆస్తి నష్టం మరియు రెండు బెడ్లు పరుపులు కాలిపోవడం జరిగింది మొత్తం ఆస్తి నష్టం లక్ష రూపాయల వరకు ఉంటుంది విషయం తెలుసుకున్న



వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ వెళ్లి ఫైర్ సిబ్బందిని పిలిపించి మంటలను ఆర్పించి ఎంఆర్ఓ ఆఫీస్ కు ఫోన్ చేయడంతో ఆర్ఐ వచ్చి పంచనామా చేసి బాధితులకు నష్టపరిహారం వచ్చే విధంగా హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫోర్ లీడర్ బండి ప్రభాకర్ బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.